

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 06 | సంచిక 189 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 05, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అణచివేత !




ఎస్సీ,ఎస్టీలపై విపరీతంగా పెరిగిపోతున్న అణిచివేత దాడులు

నిజాయితీ కలిగిన ఎస్సీ ఎస్టీలను వేధిస్తున్న సంకరజాతి ముఠాలు

కేంద్రం కబంధహస్తాల్లో దాడులు కొనసాగించబడుతున్నాయి?

నమ్మిన ప్రజల్ని నాశనం చేయడమే నాయకత్వ లక్షణమా

ప్రజలవి ఓట్లు ప్రజలది పన్ను ఆదాయం మాత్రం కొంతమంది చేతుల్లోనే

పిఠాపురంలో ఎస్సీలను గ్రామ బహిష్కరణకు వెనకాడని నాయకత్వం

ఎటుపోతుంది ఈ ప్రజాస్వామ్యం ఎవ్వని పాలవుతుంది అధికార ఆధిపత్యం

హైదరాబాదులో స్థిరపడ్డ ఆంధ్రులు విచ్చలవిడి దాడులు చేయిస్తున్నారు

తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా పోలీసుల కనుసందల్లో దాడులు జరుగుతున్నాయి

విచ్చలవిడి అణిచివేతకు కారకులు ఎవరు కాపలదారులు ఎవరు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను టార్గెట్ చేసుకోవడం దాడులు చేయించడం అడుగడుగున అణచివేతలే కొనసాగుతున్నాయన్నారు. ఒక డేమో కులం మార్చుకోవాలంటే మరొకడేమో మతమార్చిడి అంటాడు ఇంకొంతమంది నాయకులు దళితులను కిరాతకంగా పరిగణిస్తున్నారన్నారు. రాజకీయ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెట్టిన నాయకులంతా అధికారంలోనికి రాగానే కండ్లు నెత్తికెక్కి అహంకారపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాలను పురికిపుచ్చుకుంటున్న రాజకీయ నేతలు కేవలం దళితులను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులలోనైతే విచారణ కొనసాగుతున్న తీరు అత్యంత దారుణం అన్నారు. ఏసిపి స్థాయి లాంటి అధికారి విచారణలు కొనసాగించి దళితులపై కులాల పేరుతో దుర్భాషలాడినట్లు నిర్ధారణకు వచ్చాకనే కేసులలో బలమైన సారాంశాన్ని పొందుపరుస్తూ న్యాయస్థానాలకు ఆధారాలతో సహా చేరవేస్తున్నప్పటికిని న్యాయవాదుల పుణ్యమా అని దుర్భాషలాడిన మూరు?లకు మధ్యస్థ బేల్స్ వస్తుండమే కాకుండా రాజకీయ నాయకుల అండదండలతో మతోన్మాదుల సహకారంతో కేసులన్నీ నీరుగారుస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీలు ఎంత నిజాయితీగా

- మిగతా 2లో..



## సీనియర్ ఐఏఎస్ అధికారిని కలిసిన జై భీమ్ చైర్మన్

జై భీమ్ మహనీయుల చిత్రపటాన్ని బహుకరించారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉన్నతమైన ప్రాధాన్యత నివ్వాలని కోరారు

ప్రభుత్వానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్న అధికారులలో జ్యోతి బుద్దా ప్రకాష్ ఒకరు

క్లిష్ట సమయాల్లో రెవెన్యూ శాఖను ముందుకు నడిపిస్తున్నారు

2



2

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు

గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

7



2

## మంత్రి దామోదరను కలిసిన జై భీమ్ చైర్మన్

మంత్రికి జై భీమ్ మహనీయుల చిత్రపటాన్ని బహుకరించిన డాక్టర్ బరిగెల శివ

వైద్య సేవలు పెంపొందించాలని మంత్రి కోరిన జై భీమ్ చైర్మన్

రాష్ట్రంలో నిబద్ధత కలిగిన నాయకులలో ఆరోగ్యశాఖ మంత్రి ఒకరు

ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉంది

## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

వేములవాడ కోడెల మృతి దారుణం

ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వివరాలు 3లో

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అడుగడుగునా అణిచివేత

మొదటి పేజీ తరువాయి

బతికిన సమాజానికి ఎంత ఉపయోగపడిన సమాజాన్ని ఎంత ప్రభావితం చేసిన అవన్నీ నాయకుల దృష్టిలో ఉత్త బూటకాలుగా బురకాయించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప నిజాయితీని పసిగట్ట లేకపోతున్నారన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో దళితులకు బహుజనులకు కార్మికులకు రైతులకు ప్రత్యేక రక్షణ చట్టాలు ఉన్నప్పుడు రాజ్యాధికారం ముసుగులో రాజకీయ ఆధిపత్యం ముసుగులో అక్రమ సంపాదనలు, అక్రమ అవినీతి ముసుగులో ఎందుకు దళితులపై బహుజనులపై కార్మికులపై రైతులపై దాడులు చేస్తున్నారంటూ వాటన్నిటిని ప్రభుత్వాలు ఎందుకు తీవ్రంగా పరిగణించడం లేదంటూ నిలదీశారు.జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల పరిధిలో అధికారికంగా కొనసాగుతున్నప్పుడు దళితులపై గిరిజనులపై ఆదివాసులపై అకారణంగా జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు నియంత్రించలేక పోతున్నారన్నారు.హైదరాబాదులో ఆంధ్ర పెత్తనం నేటికీ కొనసాగుతుందన్నారు.ఒకవైపు చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నియోజకవర్గమైన పిఠాపురంలో కేవలం దళితులను గ్రామ బహిష్కరణ చేశారంటే తెలుగు రాష్ట్రాల సంస్కృతి ఎటువైపు నడుస్తుందో అర్థం చేసుకోవాలన్నారు.రాజకీయ నాయకులు అబద్ధాలను కొనసాగించుటకు డిక్షనరీలను చదువుతున్నట్లు తెలుగు రాష్ట్రాల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు.కొన్నిచోట్ల పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తూ ఎస్సీ ఎస్టీలపై దాడులు చేసిన వెధవలను కఠినంగా శిక్షించే ప్రయత్నాలు చేసేలోపే అలాంటి అధికారులపై దాడులకు పాల్పడుతున్న వ్యక్తుల రక్షణార్థం ఉన్న పాటుగా అధికార పైరవీలు కొనసాగించబడుతున్నాయన్నారు.ఎన్నికలలో ఓట్లు వేయించుకోవడానికి ఎస్సీ ఎస్టీలు కావాలి ఎన్నికలయ్యాక ఐదు సంవత్సరాల వరకు రాజకీయంగా అధికారం ఉంటుంది కాబట్టి అధికార అండతో ఏం చేసినా అడిగే నాథుడే ఉండడని ఓట్లు వేయించుకున్న నాయకులు దళితులను గిరిజనులను విచక్షణ రహితంగా కొట్టిస్తున్నారన్నారు.భారత దేశ పరిపాలన పరిస్థితులను చూసి ఇతర దేశాలు పరువు తీస్తున్నాయన్నారు.సాటి మనుషులను మనుషుల్లాగ చూడలేని వ్యక్తులు పొద్దున లేవగానే దేవుళ్ళ ముందు పూజలు చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.స్థిరత్వం లేని రాజకీయ నాయకుల పరిపాలనలకు కొన్ని సందర్భాల్లో ప్రకృతి కూడా సహకారం అందించడం లేదన్నారు అధికార ముసుగులో ఎన్ని తప్పులైనా చేయొచ్చా అంటూ రాజకీయ నాయకులకు గుర్తు చేశారు.కరుడుగట్టిన నేరగాళ్లకు సహకరిస్తున్న రాజకీయ నేతలను ఏమనాలో ప్రజలే నిర్ధారించాలన్నారు.నేటి రాజకీయాల్లో అధికారం భిన్నమైన కోణాల్లో నడుస్తుందని అధికార ఆధిపత్యం కొంతమంది చేతుల్లోనే మిళితమై పోవడం వల్ల సామాన్య ప్రజలు 'ఊహించలేని ఇబ్బందులను ఎదుర్కొంటూ వేదన పడుతున్నారన్నారు.ప్రజలకు మేలు చేయాల్సిన ప్రభుత్వాలు ప్రజలను అణివేస్తున్న తీరు గత రాజకీయాలకు ప్రస్తుత రాజకీయాలకు పోల్చి చూస్తే రాజకీయ నాయకుల బండారం బయటపడుతుందన్నారు.

రాజకీయ నాయకులు చేస్తున్న మోసాలకు వెన్నుముక్కలాగా నడుస్తున్న మీడియా ప్రజలకు ఏ విధమైన జవాబుదారితనాన్ని అందించగలరో వాళ్ళ మనస్సాక్షులకే వదిలేయాలన్నారు.ఆర్థిక లావాదేవీల కోసం ఎంతవరకైనా దిగజారుతామని నిరూపించుకుంటున్న వ్యక్తులు గంటల తరబడి భగవంతుని కొలుస్తుండడం వచ్చి మోసగాళ్లకన్న హీనమైనదన్నారు.అధికార పక్షం ప్రతిపక్షం అనే భేదాభిప్రాయాలు మీడియాకు ఉండకూడదని కోరారు.భారత రాజ్యాంగంలో మీడియాకు ఉన్నటువంటి అత్యంత శక్తివంతమైన ఆధిపత్యం రాజకీయ నాయకులకు కూడా ఉండదన్నారు.సత్య దూరమైన అంశాలను నిజాలుగా ప్రస్తావిస్తూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తుండడం అత్యంత బాధాకరమన్నారు.ప్రజలపై జరుగుతున్న దాడులను విచిత్రంగా విభిన్నమైన కోణాల్లో అనిచివేతకు అనుగుణంగా ప్రసారాలు కొనసాగిస్తున్నది మాత్రం రాజకీయ నాయకుల మెప్పు కోసమే అన్నారు.అవినీతిపరులంతా అడుగడుగునా అధికార ఆధిపత్యం చుట్టూ పిచ్చికుక్కల తిరుగుతున్నందున ప్రశ్నిస్తున్న గొంతుకలపై అంతుచిక్కని దాడులు జరుగుతున్నాయన్నారు.దేశవ్యాప్తంగా అవినీతిపరుల నంతం చేయడం కోసం అవినీతి నిరోధక శాఖ,ఈడి, ఐటి, విజిలెన్స్,సిఐడి, సిబిసిఐడి లాంటి

శాఖలు,విజృంభిస్తూ అవినీతిని నియంత్రిస్తుంటే అవినీతిలో ఇరుక్కుపోయిన అధికారులంతా రాజకీయ అండతో న్యాయస్థానాలు సైతం బోల్తా కొట్టిస్తూ కేసులను కొట్టేయించుకుంటూ అధికారిక ఉద్యోగాలలో కొనసాగుతున్నారన్నారు.దేశంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమార్కులను ప్రశ్నిస్తున్నది మాత్రం ముమ్మాటికి దళితులేన్నారు.రాజకీయ నాయకులు మనసులో ఒకటి పెట్టుకుని పైకి అబద్ధాలు మాట్లాడడం వాటిని నిజాలని ప్రజలు నమ్మించడం ఆనవాయితీగా మారిపోయిందన్నారు.మాటలోని తీరు ఆచరణలో కొనసాగించలేని రాజకీయ నాయకులకు కాలమే సమాధానం చెబుతుందన్నారు.దేశవ్యాప్తంగా ప్రాణాలు తీసే అంత అనిచివేత కొనసాగుతుందని దాన్ని కట్టడి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. ఏ ప్రభుత్వం ఏర్పడిన ఆ ప్రభుత్వాలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వ వ్యవస్థలను, ప్రభుత్వ అధికార సంస్థలను ప్రభుత్వ అధికారులను, చూస్తుంటే ప్రజాస్వామ్యం చీదరించుకుంటుందన్నారు.దేశవ్యాప్తంగా ఎక్కువ శాతం రాజకీయ నాయకులు అయ్యో నా ప్రజలు అయ్యో నా సమాజం అయ్యో నా వ్యవస్థ అని తాపత్రయ పడుతున్న వాళ్లు మచ్చుకు కానరావడం లేదన్నారు.సామాన్య ప్రజలను అణిచివేయడం కోసం ఎక్కువ చోట్ల పైసల బేరాలు కొనసాగించబడుతున్నాయన్నారు.ప్రజలకోసం నిజాయితీ గలిగిన రాజ్యం స్థాపించబడడం నేటి రాజకీయాల్లో సాధ్యమేనా అంటూ ప్రజలు మనోవేదనతో అడుగుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను గమనిస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో దళితులను గిరిజనులను మైనారిటీలను బహుజనులను పూర్తిగా అన్చివేయబడే విధంగా ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నప్పటికిని తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడిని తట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంకాస్త మెరుగ్గా పరిపాలన చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనైతే కేంద్రం మెప్పు కోసం రోజువారీగా అణిచివేతను కొనసాగించకపోతే రాజకీయ నాయకులు నిద్ర కూడా పోవడం లేదన్నారు.స్త్రీలను, పురుషులను చూడకుండా నేరుగా దాడులు చేస్తున్న దరిద్రపు స్థితులను కళ్లారా చూడాల్సి వస్తుండడంతో నాయకుల అహంకారాన్ని భగవత్స్వరూపమే అణిచివేయాలన్నారు.

సామాన్యులను అణచివేస్తున్న ప్రభుత్వాలు సంపన్నులలో బహు చెడ్డవారైన వ్యక్తులను అణిచివేయడానికి ఎందుకు జంకుతున్నారన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై జరుగుతున్న దాడుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలఅధికారిక హోదాలో కొనసాగుతున్న కమిషన్లు పూర్తి బాధ్యతగా స్వీకరించి రక్షణల కల్పించాలని కోరినారు.దళితులపై మానసిక, భౌతిక, దాడులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కమీషన్ల పరిధిలో కఠినమైన చర్యలు తీసుకునే విధంగా పోలీసు వ్యవస్థలను, న్యాయస్థానాలను సమన్వయపరచాలని ఆశించారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారిని కలిసిన జై భీమ్ చైర్మన్

**జై భీమ్ మహనీయుల చిత్రపటాన్ని బహుకరించారు**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉన్నతమైన ప్రాధాన్యత నివ్వాలని కోరారు**

**ప్రభుత్వానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్న అధికారులలో జ్యోతి బుద్దా ప్రకాష్ ఒకరు**

**క్లిష్ట సమయాల్లో రెవెన్యూ శాఖను ముందుకు నడిపిస్తున్నారు**



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో క్లిష్టమైన సమయాల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ సమర్థవంతమైన పరిపాలనను ప్రభుత్వం తనకు కల్పించిన అవకాశం ద్వారా ప్రజలకు అందించబడే విధంగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అధికారులతో సీనియర్ ఐఏఎస్ అధికారి జ్యోతి బుద్ధా ప్రకాష్ రెవెన్యూ సెక్రటరీ స్టాంప్స్ అండ్ హౌసింగ్ శాఖ గార్ని జై భీమ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బరిగెల శివ మనస్ఫూర్తిగా అభినందించారు.బుధవారం తన కార్యాలయంలో కలిసి జై భీమ్ చిహ్నమైన మహనీయుల చిత్రపటాన్ని గుర్తింపుగా బహుకరించి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ,హౌసింగ్ అండ్ స్టాంప్స్ శాఖలు నిర్వహిస్తున్న విధుల పట్ల వివరాలు తెలుసుకున్నారు.సీనియర్ ఐఏఎస్ అధికారైన జ్యోతి బుద్దా ప్రకాష్ ప్రతిష్టాత్మకమైన శాఖలలో కొనసాగుతూ ప్రభుత్వానికి రెవెన్యూ శాఖకు, ప్రభుత్వానికి స్టాంప్స్ శాఖకు, ప్రభుత్వానికి హౌసింగ్ శాఖకు, మధ్యవర్తిగా వ్యవహరిస్తూ గతంలో కన్నా మెరుగైన సౌకర్యాలను కల్పించబడే విధంగా తన అనుభవాన్ని పరిజ్ఞానాన్ని ఆయా శాఖలకు సద్వినియోగపడేలా ఉపయోగించడాన్ని మనస్ఫూర్తిగా అభినందించాలన్నారు.ప్రభుత్వం తనును నియమించిన విధానాన్ని ఎక్కడ వమ్ము చేయకుండా మిగతా శాఖలతో పోల్చుకుంటే భిన్నమైన స్థాయిలో ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చే విధంగా తన వ్యక్తిగతమైన అనుభవాన్ని ప్రదర్శిస్తూ కొనసాగించడాన్ని ఏకపక్షంగా అభినందించాల్సిందేనంటు మరోసారి సీనియర్ ఐఏఎస్ అధికారిపై తన వ్యక్తిగత అభిమాన ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రాథోడ్, బరిగెల బాబు, తదితరులు పాలొగొన్నారు.

# మంత్రి దామోదరను కలిసిన జై భీమ్ చైర్మన్

**మంత్రికి జై భీమ్ మహనీయుల చిత్రపటాన్ని బహుకరించిన డాక్టర్ బరిగెల శివ**

**వైద్య సేవలు పెంపొందించాలని మంత్రి కోరిన జై భీమ్ చైర్మన్**

**రాష్ట్రంలో నిబద్ధత కలిగిన నాయకులలో ఆరోగ్యశాఖ మంత్రి ఒకరు**

**ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉంది**



**హైదరాబాద్, (జై భీమ్ న్యూస్) :**

రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను, యోగక్షేమాలను పర్యావేక్షించుటలో సమర్థవంతమైన నాయకత్వాన్ని కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జై భీమ్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం మంత్రి కార్యాలయంలో తనను కలిసి ఆనవాయితీగా జై భీమ్ మహనీయుల చిత్రపటాన్ని మంత్రికి బహుకరించారు.తను ఎంతగానో అభిమానించే మంత్రి దామోదర రాజనరసింహతో పలు ప్రధాన అంశాలను చర్చించినట్లు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య సేవలను విస్తరించడానికి కృషి చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం వైద్య సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నప్పటికిని గ్రామస్థాయి ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యం సరిగా అందడం లేదని ప్రజలు భావిస్తున్న సందర్భంలో మంత్రిగా అనుభవాన్ని క్రోడీకరిస్తూ గ్రామ స్థాయిలోని గడపగడపకు ప్రభుత్వ వైద్య సేవలు ఉన్నత స్థాయిలో అందించబడే విధంగా తగు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరినట్లు చెప్పారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య సేవలను ఎంత బలోపేతం చేస్తున్నామో మంత్రి తనకు వివరించిన తీరుపట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్నకాలంలో నూతన వైద్యశాలల కట్టడాలను ప్రోత్సహిస్తూ వైద్య సేవలకు వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టబోతుందని మంత్రి సూచించిన వివరాలను జై భీమ్ సంస్థల చైర్మన్ వ్యక్తిగతంగా పంచుకున్నారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

**కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు**

**గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత**

**జోగులాంబ గద్వాల,జూన్4(జై భీమ్ న్యూస్):**



ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# సామాజిక శాస్త్రాల పరిశోధనే సమస్యల పరిష్కారానికి మార్గం

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సామాజిక శాస్త్రాల పరిశోధనే సమస్యల పరిష్కారానికి మార్గంఅని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్సు వర్క్ షాప్ లో భాగంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పరిశోధక విద్యార్థులు చేసే పరిశోధన నాణ్యమైనదిగా ఉండాలని, రూపొందించిన పిహెచ్డి థీసెస్ భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలి అని, సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలంటే పరిశోధన ఎంతో అవసరమని తెలిపారు అదే క్రమంలో సీనియర్ ప్రొఫెసర్ల సలహాలు సూచనలు తీసుకొవాలని సూచించారు. ప్రధాన ఉపన్యాసం చేసిన విశ్రాంత ఆచార్యులు ఆచార్య పింగళి నరసింహ రావు మాట్లాడుతూ ప్రస్తుతం సామాజిక శాస్త్రాల పరిశోధన ముందుకు సాగకపోవడం అనేక కారణాలు ఉన్నాయని తెలియజేశారు, పరిశోధకుడు, పరిశీలింప పడే వ్యక్తి మానవులే కావడం వలన పరిశోధనలో సరియైన ఫలితం లేకుండా పోతుంది, సామాజిక శాస్త్రాలు వేటికి అవే ప్రాధాన్యత కలిగినవి, సామాజిక శాస్త్రాల యొక్క ప్రధానమైన ఉద్దేశం సామాజిక పని తీరును అవగాహన చేసుకోవడం, వ్యక్తుల ప్రవర్తనను అధ్యయనం చేయడం, సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలు వెతుకులాడం, సామాజిక వాస్తవకతను పరిశీలించి వివరించడం, ప్రత్యేకమైన సామాజిక సిద్ధాంతాలను పరిశీలించడం, వీటిని అన్నింటిని క్రమ పద్ధతిలో పరిశీలించగలిగితే పరిశోధకునికి నాణ్యమైన ఫలితం వచ్చే అవకాశం ఉంటుంది పరిశోధన అనేది సమాజానికి చాలా అవసరం పరిశోధనకు ఆర్థికంగా చేయూతను అందించగలిగితే సమాజ హితము కోరినట్టుగానే భావించవచ్చు అని, సామాజిక శాస్త్రాల పరిశీలనకు సమాజమే కేంద్రం ఆ సమాజంలో పరిశీలకునికి కావలసిన అంశాలు మొత్తం సంపూర్ణంగా లభిస్తాయని ప్రతి పరిశీలన కొరకు సమాజ సమస్యల మీద తన మనసును కేంద్రీకరించగలిగితే అతడి పరిశోధన సఫలీకృతం కాగలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర బి ఓ ఎస్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, తెలుగు డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ మామిడి లింగయ్య మరియు రాజనీతి శాస్త్రం, సోషల్ సైన్స్ విభాగాలకు సంబంధించిన రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



